శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి నేతలు

కావలి, డిసెంబరు 27 ప్రభాతవార్త మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 29వ తేది కావలికి వస్తున్న సందర్భంగా ఏర్పాట్లపై టిడిపి నేతలు పరిశీలించారు. కావలి పట్టణ ఉత్తర శివార్లలోని మద్దూరుపాడు,పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్, చంద్రబాబు బస చేసే బృందావనం కాలనీ పరిసరాలలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై ముమ్మరంగా చర్చలు జరిపి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టిడిపి కావలి నియోజకవర్గ మాలేపాటిల ఆధ్వర్యంలో టిడిపి పరిశీలకులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు. మద్దూరుపాడు నుంచి స్వాగత ఏర్పాట్లు, 30వ తేది మధ్యాహ్నం వరకు చంద్రబాబు కార్యక్రమాలు విజయవంతంపై సమీక్ష జరిపారు.

చంద్రబాబు సభాస్థలి ఏర్పాట్లు పరిశీలించిన నేతలు

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని బజారు సెంటర్‌లో ఈ నెల 30 వ తేది మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనకు సంబంధించి పబ్లిక్ మీటింగ్ , రూట్ మ్యాప్‌ను మంగళవారం టీడీపీ అగ్రనేతలు నిశితంగా పరిశీలించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో దీని మీద ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి ఒక్కో మండలానికి మాజీ ఎమ్మెల్యేలను ఇన్‌చార్జిగా నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్-4 న్‌చార్జి అనగాని సత్యప్రసాద్, నెల్లూరు , ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బీసీ జనార్దన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, శాసనమండలి సభ్యులు సత్యనారాయణ రాజు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, గూటూరు మురళీకన్నబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం. సూర్యప్రకాష్, పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, డి. సత్యం, బి. సురేంద్ర, కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, కృష్ణచైతన్య, తదితరులు ఉన్నారు.

రావణకాష్టను తలపిస్తున్న రాష్ట్రం

నెల్లూరు డిసెంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం జగన్ అధికారంలోకి వచ్చిన నప్పుటి నుండి దోపిడి, అరాచకాలు తప్ప ఎక్కడ కూడ అభివృద్ధి చేసిన పాపాన పోలేదని రాష్ట్రం రావణ కాష్టను తలపిస్తున్నదని భారతీయ జనతా పార్టీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపరెడ్డి.సురేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్‌లు ధ్వజమెత్తారు. మంగళవారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా పదాధికారుల సమావేశం భరత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను విన్నాను, నేను ఉన్నాను అని అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పించన్లు లక్షల్లో తొలగించడం బాధకరమన్నారు. అనాలోచితంగా తీసివేసిన పించన్లను తిరిగి ఇచ్చివారిని ఆదుకోవాలన్నారు. పేదల పొట్టకొట్టిన ఏ ప్రభుత్వం కూడా గల్లంతు అవడం తథ్యమని వారు అన్నారు. నగర, రూరల్ ఎమ్మెల్యేలు మేము ఆదేశాలు ఇచ్చాం పించన్లు అందరికీ అందుతాయని చెపుతున్నారే కాని అవి అందిన దాఖలాలే లేవన్నారు. తక్షణమే కలెక్టర్ ఆగిన పించన్లను తిరిగి అందచేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు జీతాలు సకాలంలో చెల్లించలేని పరిస్థితికి జగన్ రాష్ట్రాన్ని తీసుకొచ్చాడని వారు విమర్శించారు. వైసీపీకి వ్యతిరేకంగా అన్యాయాలను ప్రశ్నిస్తూ ఉద్యమాలు చేస్తున్న వారిని అణిచివేస్తూ, వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ, వారిపై కక్ష పూరితంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని మంటగలుపుతున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలే ఆ పార్టీపై తిరుగుబాటు జెండాను ఎగురవేస్తున్నారని, మంత్రి సమక్షంలోనే ఉద్యమాలకు పూనుకుంటానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలే అందుకు నిదర్శనమన్నారు. దీనిని బట్టి చూస్తూంటే మంత్రి కాకాణి ఎ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నాడో ప్రజలు అర్థం చేసుకోవచ్చన్నారు. శ్రీధర్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను తాము స్వాగతిస్తున్నామన్నారు. కాకాణి.గోవర్ధన్‌రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడని దీనిపై వేమిరెడ్డి.ప్రభాకర్‌రెడ్డి స్పందించకపోవడం చూస్తూంటే ఆయన అవినీతిని ప్రోత్సాహిస్తోన్నట్లు అర్థం అవుతోందన్నారు. కాకాణి కనుసన్నల్లో ఇసుక, గ్రావెల్, భూకబ్జాలకు పాల్పడుతున్నా వాటిపై వైసీపీ జిల్లా అధ్యక్షుడు మౌనం పాటించడం ఏమిటన్నారు. వేమిరెడ్డి కూడా వాళ్ళని ప్రోత్సాహిస్తూ పార్టీని అవినీతిలోకి తీసుకువెళుతున్నారని వారు ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీల నిధులను దారి మళ్ళించడమే కాకుండా ప్రతిపక్షాలపై దాడులు, దుర్మార్గాలకు పాల్పడుతుందంటే వైసీపీ పతనం మొదలైందని అర్థం చేసుకోవచ్చన్నారు. పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలన్నీ మాటల వరకే పరిమితం చేశాడని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా అవినీతి, దోపిడి, దౌర్జన్యం తప్ప అభ్యున్నతే కరవైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వరిపంట వేసే రైతాంగాన్ని కనీస గిట్టుబాటు ధర లేకుండా, వారిని నిర్వీర్యం చేసిన ఘనుడు జగన్ అని దుయ్యబట్టారు. బిజేపీని జిల్లాలో బలోపేతం చేసేందుకు కార్యాచరణను రూపొందించామని తెలపారు. ఈ సమావేశంలో కాకు.విజయలక్ష్మి, రెహమాన్, మండ్ల.ఈశ్వరయ్య, కరణం.భాస్కర్, మొగరాల.సురేష్, వంశీధర్‌రెడ్డి, గడ్డం.విజయకుమార్, బి.శ్రీనివాసులు, ఎం.సురేష్, కుడుముల.గిరికుమార్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, కృష్ణ, సత్యనారాయణ, తురకా.శ్రీనివాసులు, ఎన్‌సి.పెంచలయ్య, నళిని, పగడాల.మురళీకృష్ణ, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జోగి రమేష్‌కు ఘన స్వాగతం

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను మంగళవారం కోవూరు జాతీయ రహదారిలోని నెల్లూరు గ్రాండ్ హోటల్ వద్ద జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో గృహ నిర్మాణ శాఖ డీఈ జగదీశ్వరి , తదితరులు పుష్పగుచ్చంతో , శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను గృహ నిర్మాణ శాఖ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. గృహ నిర్మాణ శాఖ డీఈలు పి. దయాకర్, ఐ. శ్రీహరి గోపాల్, కోవూరు సబ్ డివిజన్ గృహ నిర్మాణ శాఖ ఏఈలు భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, సురేష్, గౌస్ అహ్మద్‌తో పాటు నెల్లూరు రూరల్, నెల్లూరు అర్బన్ ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

రెవెన్యూ రికార్డుల అవకతవకలపై విచారణ

వింజమూరు,డిసెంబర్27ప్రభాతవార్త: వింజమూరు తహసిల్దార్ కార్యాలయంలో 2017సంవత్సరంలో జరిగిన మ్యుటేషన్‌ల అవకతవకలపై కలెక్టర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి మంగళవారం వింజమూరు తహసిల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. 2017లోని తహసిల్దార్ ఈ రికార్డుల అవకతవకలపై సస్పెండ్ కావడంతోపాటు ఆయనతోపాటు పనిచేసిన ఆర్ఐ, విఆర్ఒ, విఆర్ఎలు సస్పెండ్ అయ్యారు .అప్పట్లో జరిగిన భూరికార్డుల తారుమారుపై అప్పటి ఆర్‌డిఒ బాపిరెడ్డి నివేదికల ఆధారంగా సిసిఎల్ ఆదేశానుసారంతో అప్పట్లో పనిచేసిన డిప్యూటీతహసిల్దార్, కంప్యూటర్ ఆపరేటర్, విఆర్ఒ లపై విచారణ చేపట్టామని విద్యాధరి తెలిపారు. పూర్తిస్థాయిలో రికార్డులను పరిశీలించి జరిగిన అవకతవకలను గుర్తించి ఒక నివేదికను తయారుచేసి కలెక్టర్‌కు అందజేస్తామన్నారు.తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ పోలేరమ్మ ఉత్సవ చాటింపు

అల్లూరు, డిసెంబరు 27 ప్రభాతవార్త అల్లూరు గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ ఉత్సవ కార్యక్రమం మంగళవారం కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఊరు గ్రామస్తులు రెండో చాటింపు వేశారు. పేట గ్రామస్తులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మొదటి చాటింపు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి జరిగిన ప్రత్యేక పూజలలో విష్ణువర్ధన్‌రెడ్డి, ఊరు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొనగా శ్రీ గంగమ్మ, శ్రీ కళుగోళమ్మ, శ్రీ పోలేరమ్మ ఉత్సవానికి రెండో చాటింపు నిర్వహించారు. పేట గ్రామస్తులతో కలిసి సుకుమార్‌రెడ్డి పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి గ్రామపెద్ద గొల్ల, పెద్ద మాదిగ,పెద్ద కాపు ఆధ్వర్యంలో మొదటి చాటింపు నిర్వహించారు. గ్రామస్తులు జనవరి 3వ తేది ఉత్సవాన్ని నిర్వహిస్తుండగా పేట గ్రామస్తులు జనవరి 10వ తేది అమ్మవారి ఉత్సవాన్ని నిర్వహించేందుకు చాటింపు వేశారు.

త్వరలో జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ ప్రారంభించేందుకు సన్నాహాలు

బిట్రగుంట, డిసెంబరు 27 ప్రభాతవార్త బోగోలు మండలం జువ్వలదిన్నెలో నిర్మిస్తున్న షిపింగ్ హార్బర్ పూర్తి కాగానే వచ్చే నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిచే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వి.యన్.చక్రధర్‌బాబు చెప్పారు. జువ్వలదిన్నెలో నిర్మాణంలో వున్న షిపింగ్ హార్బర్ నిర్మాణ పనులను మంగళవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షిపింగ్ హార్బర్ పనులు యుద్ధప్రాతిపదికపై పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పలు పథకాలతో ఇక్కడ నిర్మించబోయే షిపింగ్ హార్బర్‌లో వారికి ఉపాధి కల్పిస్తామన్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులపై ఆరా తీసిన ఆయన వీటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధి కోసం 9 షిపింగ్ హార్బర్‌లను సియం జగన్మోహన్‌రెడ్డి మంజూరు చేయగా అతి తక్కువ వ్యవధిలోనే జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ నిర్మాణ పనులు పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ చొరవ చూపించడం ప్రశంసనీయమన్నారు. ఈ హార్బర్ నిర్మాణం పూర్తయితే మత్స్యకారులు వలస వెళ్లే ఇబ్బందులు వుండవని రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.ఈ నియోజకవర్గం అంతా పారిశ్రామిక వాతావరణం ఏర్పడి అనుబంధ పరిశ్రమలు నెలకొల్పే అవకాశం వుందన్నారు.

పెన్షన్ విషయంలో లబ్దిదారులు ఆందోళన వద్దు...

జిల్లాలో సామాజిక భద్రతా పెన్షన్ విషయంలో లబ్దిదారులు ఆందోళన చెందవద్దని అర్హత కల్గిన వారందరికి మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు పేర్కొన్నారు. ఆయన మంగళవారం సాయంత్రం జువ్వలదిన్నె, ముంగమూరు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామసభలు జరుగుతున్న వైనంపై సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక బృందాల పనితీరు ఆరా తీయడంతో పాటు సామాజిక పెన్షన్ల తనిఖీ గురించి విచారించి ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాడు-నేడు పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయాలని, ముంగమూరు గ్రామ సచివాలయ నూతన బిల్డింగ్ పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట కావలి ఆర్డీవో శీనానాయక్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట్రావు,తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎండివో గోవిందరావు, మత్స్యశాఖ అధికారులు, వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

పేదలను మోసం చేస్తూ పింఛన్లను రద్దు చేస్తున్న జగన్‌రెడ్డి

కావలి, డిసెంబరు 27 ప్రభాతవార్త పేదలను వివిధ కోణాల్లో మోసం చేస్తూ అనర్హులంటూ పింఛన్ల రద్దుకు సియం జగన్‌రెడ్డి ఒడిగట్టారని టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు, నెల్లూ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్ అజీజ్ దుయ్యబట్టారు. కావలి టిడిపి కార్యాలయంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అబ్దుల్ అజీజ్ మాట్లాడారు. రాష్ట్రాన్ని దివాలా తీయించిన జగన్‌రెడ్డి పక్కా ప్రణాళికతో పింఛన్లను రద్దు చేస్తున్నారన్నారు. వికలాంగులు, అవ్వాతాత, ఒంటరి మహిళ, తదితర వర్గాల పింఛన్లు రద్దు చేసి వారి కడుపుకొడుతున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో పేదోళ్లకు మూడెకరాల మాగాణి వుందని, పదెకరాల మెట్ట వుందని, 300 యూనిట్లకు పైగా కరెంటు వాడుతున్నారని, పింఛనుకు అర్హులుకారంటూ తొలగిస్తున్నారన్నారు. ఇది అత్యంత దుర్మార్గమన్నారు. ఈ రోజు పింఛన్లే పోతున్నాయని రేపు పేద ప్రజలకు అమ్మఒడి, వాహనమిత్ర, చేదోడు, విద్యాదీవెన తదితర పథకాలను కూడా జగన్‌రెడ్డి నిలిపేస్తున్నాడని తెలిపారు. 5 రూపాయల భోజనం కల్పిస్తున్న అన్న క్యాంటిన్‌లను మూసేసిన జగన్‌రెడ్డి ఎలా రాజు అవుతాడన్నారు. పేదోళ్ల నోటి కాడ కూడు తీసిన ఈ ముఖ్యమంత్రి త్వరలో మూల్యం చెల్లించకుంటారని హెచ్చరించారు. తమిళనాడులో ముఖ్యమంత్రి స్టాలిన్ అమ్మ క్యాంటిన్‌ను కొనసాగిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. అలాగే కర్ణాటకలో ఇందిరమ్మ క్యాంటిన్లు కొనసాగిస్తూ అక్కడి ప్రభుత్వం పేదోళ్ళ ప్రశంసలు అందుకుంటుందన్నారు. వారిని చూసి జగన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 12 సంవత్సరాల తర్వాత కావలికి వస్తున్నారన్నారు. ఈ రాష్ట్రానికి పట్టిన ఖర్మను తొలగించి ప్రజల పడుతున్న కష్టాలను తెలుసుకునేందుకు చంద్రబాబు వస్తున్నారన్నారు. ఆయనకు స్వాగతం పలికి ఆశీర్వదించాలని ప్రజల్ని కోరారు. చంద్రబాబు పర్యటన వివరాల్ని వివరించారు. ఈ సమావేశంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ తుమ్మలపెంట రోడ్డులో బాగు చేయాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను చేయడం జరిగిందన్నారు. అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అయినా ఫలితం లేదన్నారు. ఇదే తుమ్మలపెంట రోడ్డులో నిన్నగాక మొన్న జరిగిన చండీయాగం కోసం వైసిపి నాయకులు గ్రావెల్ ఎలా తోలారని, రోడ్డు ఎలా వారి వరకు బాగు చేసుకున్నారని, పూర్తి స్థాయిలో రోడ్డును ఎందుకు బాగు చేయలేదో చెప్పాలని వైసిపి నాయకులను ప్రశ్నించారు. మత్స్యకారులంటే వీరికి ఇంత చిన్నచూపా అని ఆయన దుయ్యబట్టారు. ఈ నెల 29వ తేది కావలికి వస్తున్న చంద్రబాబు పర్యటనను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి, లిడ్‌క్యాప్ మాజీ చైర్మన్ ఎరిక్షన్‌బాబు, డాక్టర్ జెడ్.శివప్రసాద్, మాజీ జెడ్పీ చైర్మన్ చెంచలబాబు యాదవ్‌లు మాట్లాడారు. పేదల నోట్లో మట్టి కొట్టే ఈ ప్రయత్నాలు ప్రభుత్వానికి తగదని హెచ్చరికలు చేశారు. పేద ప్రజలు అన్ని విధాల తల్లడిల్లుతుంటే వైసిపి ప్రజాప్రతినిధులు మాత్రం రియల్ ఎస్టేట్లు, అక్రమ లేఅవుట్లు, గ్రావెల్, ఇసుక మాఫియాలో మునిగితేలుతున్నారన్నారు. ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులతో కావలి నియోజకవర్గంలో అరాచక పాలన సాగుతుందన్నారు. అందుచేత ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టి రాష్ట్ర ప్రజల్ని ఆదుకోవాలంటే నారా చంద్రబాబు నాయుడు ఒక్కడేనని భావించి ఆయనను సియంగా గద్దెనెక్కించేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, తెలుగుయువత జిల్లా అధ్యక్షులు తిరుమలనాయుడు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అమ్మల్లా తదితరులు పాల్గొని మాట్లాడారు.

కామాక్షితాయి సన్నిధిలో ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రేమ్‌సాగర్

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త జొన్నవాలోని శ్రీమల్లికార్జున స్వామి, కామాక్షితాయిని ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రేమ్‌సాగర్ కుటుంబ సభ్యులతో దర్శించు కున్నారు. దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి,ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, అతిథులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారి గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవార్ల శేషవస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

విద్యార్థులు చదువుల్లో రాణించేందుకే ట్యాబ్‌ల పంపిణీ

నెల్లూరు, డిసెంబరు27 ప్రభాత వార్త-విద్య విద్యార్థులు చదువుల్లో మరింత ఉన్నతంగా రాణించేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ట్యాబ్ లపంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక నవాబుపేటలో ని బివిఎస్ బాలికల ఉన్నతపాఠశాలలో నిర్వహించిన ట్యాబ్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని విద్యార్థులకు మేలు కలిగే విధంగా నెంబర్‌వన్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంగా ఉన్న బైజూస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవటం జరిగిందన్నారు. బైజూస్ ఆధ్వర్యంలో విద్యా ర్థులు మరింతగా అభివృద్ధి చెందనున్నారన్నారు. అలాగే కోట్ల రూపాయలను నాడునేడు కోసం ఖర్చు చేసి విద్యా విధానాన్ని మార్చిన ఘనత తమకే దక్కుతుందన్నారు. అనంతరం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్ , కిన్నెర మాల్యాద్రి, విజయాడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి , కొండూరు అనిల్‌బాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ కార్యదర్శులు క్రమశిక్షణతో మెలగాలి

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త: నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ క్రమశిక్షణగా మెలగాలని కమిషనర్ డి.హరిత సూచించారు. స్థానిక 20/3 అరవిందనగర్ వార్డు సచివాలయాన్ని కమిషనర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. వివిధ కారణాలతో వైఎస్ఆర్ పింఛన కానుక రద్దు కాబడిన లబ్దిదారుల వివరాలను సమగ్రంగా విచారించాలని కమిషనర్ ఆదేశించారు. ఆస్తి పన్ను, యూజర్ చార్జీల వసూళ్లలో సచివాలయ కార్యదర్శులు పూర్తిగా వెనుకబడి ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. జగనన్న భూ హక్కు పథకంలో భాగంగా రీ సర్వే పనులను వెంటనే ప్రారంభించాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ధరించాలని కమిషనర్ ఆదేశించారు.

అనుమతులు లేని కళాశాలలపై క్రిమినల్ కేసులు

నెల్లూరు,డిసెంబరు27 ప్రభాతవార్త-విద్య జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న జూనియర్ ఇంటర్ కళాశాలలను ఉపేక్షించబోమని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ఇప్పటికే జిల్లాతోపాటూ నగరంలోని అనేక విద్యాసంస్థలపై నిఘా ఉంచామని, మరికొన్ని విద్యాసంస్థలలను పరిశీలించి జరిమానాలను విదించటం జరిగిందన్నారు. కొన్ని అనుమతులు లేని విద్యాసంస్థలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదికలను పంపిచామన్నారు.అలాగే విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించేందుకు ఇంటర్ బోర్డు ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందన్నారు. ఇందులో భాగంగా సెలవు దినాల్లో జూనియర్ కళాశాలల్లో తరగతులు, ప్రత్యేక శిక్షణా తరగతులు, పరీక్షలు నిర్వహిస్తే ఆయా కళాశాలలకు రూ.20వేల జరిమానా విదిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో తొలిసారిగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పబ్లిక్ పరీక్షల అనంతరం సీనియర్ ఇంటర్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలను నిర్వహించనున్నామని దీనిని అందరూ గమనించాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 2023 మార్చి 15నుండి ఇంటర్ ప్రథమసంవత్సరం విద్యార్థులకు, మార్చి 16నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరుగనున్నాయన్నారు.ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 12 గంటలవరకు జరిగే ఈ పరీక్షలు ఏప్రిల్4 ముగుస్తాయన్నారు. హ్యూమన్ వాల్యూస్ పరీక్ష ఫిబ్రవరి22, ఎన్విర్నామెంట్ సైన్స్ పరీక్షను వచ్చే ఏడాది ఫిబ్రవరి24న నిర్వహిస్తామని స్పష్టంచేశారు. రాష్ట్రంలోనే తోలిసారిగా పబ్లిక్ పరీక్షల అనంతరం సుమారు 11 రోజుల తరువాత వచ్చేఏడాది ఏప్రిల్ 15నుండి విద్యార్థులకు ప్రయోగపరీక్షలు జరిపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ దిశగా జిల్లాలోని జూనియర్ ఇంటర్ కళాశాలలు విద్యార్థులు సన్నదం చేయ్యాలని, పరీక్షకేంద్రాలకు ఎంపికైన కళాశాలలు పరీక్షలు రాసేందుకు అవసరమైన అన్నీ సదుపాయాలను కల్పించాలన్నారు. ప్రయోగపరీక్షల నిర్వహణకు అవసరమైయ్యే సమాగ్రిని కళాశాలలు ముందుగానే కొనుగోలు చేసుకోవాలన్నారు. నిర్వహణ సమయంలో ఎటువంటి అవకతవకలను పాల్పడినా ఆయా కళాశాలల గుర్తింపును రద్దుచేస్తామని హెచ్చరించారు.

కరోనా రోగుల వార్డులో మాక్‌డ్రిల్

నెల్లూరు డిసెంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కరోనాఇ నూతన వేరియంట్ బిఎఫ్-7 కేసులు నమోదు అయితే వారిని అడ్మిట్ చేసేందుకు అవసరమైన చర్యలపై మంగళవారం జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య సర్వజన ఆసుపత్రిలో ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించార. ఇప్పటికే ముందస్తుగా జీజీహెచ్‌లో పల్మనాలజీ బ్లాక్‌లో 50 పడకలతో కరోనా వార్డును సిద్ధం చేశారు. ఒకవేళ కరోనా రోగులు అడ్మిట్ అయితే వారిని వార్డులో అడ్మిట్ చేసుకునేందుకు తీసుకునే జాగ్రత్తలు గురించి వివరించారు. అలాగే వార్డులో ఉండే వెంటిలేటర్లు, ఆక్సిజన్ బెడ్లు, ఆక్సిజన్ ప్లాంట్లు, ఆక్సిజన్ ప్లాంటులో ఆక్సిజన్ ఖాళీ అయితే అత్యవసరంగా ఉపయోగించే డీ-టైప్ సిలిండర్లు, ప్రతి బెడ్

సార్... నా పశువులను బతికించండి

సైదాపురం, డిసెంబరు 27, పభాతవార్త: సార్.. నా పశువులు లింపీ వ్యాధితో బాధపడుతున్నాయి.. దయచేసి నా పశువులను బతికించండని ఓ పాడి రైతు ఎ.సంజీవులునాయుడు ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్‌కు మంగళవారం మొర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ గత 10 రోజులుగా ఆవు, దూడ లింపీ వ్యాధితో బాధపడుతున్నాయని, ఈ విషయమై మండల పశు వైద్య శాఖాధికారి ప్రసాద్‌కు, సచివాలయ పశు వైద్య శాఖ అసిస్టెంట్లు యస్తానీబాషా, అనంతయ్యలకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా కనీసం పట్టించుకోవడంలేదని, ఫోన్ చేసినా ఎత్తడంలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పశువైద్య కార్యాలయానికి ఎప్పుడు వెళ్లినా మూతపడి ఉంటుందని మండల పశువైద్య శాఖాధికారి అందుబాటులో ఉండడంలేదని సంజీవులునాయుడు తెలిపారు. పశువులు కలిగిన తనలాంటి రైతులు పశు వైద్య కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స చేయించుకోవాల్సి వస్తుందని ఎంపీడీవోకు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పశు వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా సైదాపురం మండలం అటవీ ప్రాంతంలో ఉన్నందున ఈ ప్రాంతంలో పశువులు ఎక్కువగా ఉంటాయి. అయితే ఇటీవల సంభవిస్తున్న అంటువ్యాధుల కారణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పాడి రైతుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

దౌర్జన్యంగా ఇళ్లు కూల్చిన వారిని వదిలిపెట్టం

సైదాపురం, డిసెంబరు 27, పభాతవార్త: అధికార మదంతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడి తెలుగుదేశం పార్టీ మద్దతుదారుల ఇళ్లను అధికార నాయకుల ద్వారా దౌర్జన్యంగా కూల్చిన అధికారులను, పోలీసులను ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కురుగొండ్ల రామకృష్ణ ఆవేశం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మర్లపూడి గ్రామంలో సుమారు 7 కుటుంబాలు నివాసముంటున్న ఇళ్లను ప్రభుత్వ స్థలంలో ఉన్నాయని అధికారులు శనివారం కూల్చేశారు. ఈ సందర్భంగా కురుగొండ్ల రామకృష్ణ మంగళవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. దీంతో బాధితులు మాట్లాడుతూ గతంలో రైతుల వద్ద ఈ స్థలం కొనుగోలు చేసి ఇళ్లు కట్టుకున్నామని, మా పేర్ల మీద అడంగల్‌లో అప్పటి అధికారులు చేర్చారని ఆయనకు తెలిపారు. అయితే తెలుగుదేశం పార్టీకి ఓటు వేశామనే నెపంతో అధికార పార్టీ నాయకులు మా పేర్లను అడంగల్‌లో తొలగించి మేము కట్టుకున్న ఇళ్లను కూల్చివేశారని, దీంతో కట్టుబట్టలతో రోడ్డున పడ్డామని బాధితులు వివరించారు. ఈ సందర్భంగా కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ అధికార పార్టీ నేతలు కావాలనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఇళ్లను అధికారులు, పోలీసులు దౌర్జన్యానికి పాల్పడి ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా ఇళ్లను కూల్చివేశారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దౌర్జన్యంగా ఇళ్లు కూల్చిన వారెవరినీ వదిలిపెట్టమని వైసీపీ వారికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఇళ్లు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని, టీడీపీ ప్రభుత్వం రాగానే వారికి ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. శాశ్వతంగా ఏ పార్టీ అధికారంలో ఉండదని, ఇళ్లు కూల్చి పేదవారిని కట్టుబట్టలతో బయటకు పంపారని, ఈ విషయమై ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు, తిరుపతి పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి, గ్రామ సర్పంచు మోడి రమణయ్య, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు నలమారు వెంకటేశ్వర్లురెడ్డి, సీనియర్ నాయకులు దశయ్యనాయుడు, రమణయ్యనాయుడు, నరసరాజు, వెంకటరామరాజు, యోగిరెడ్డి, జానకిరామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఆవుల కోటేశ్వరరావు, కూరాకు రాజశేఖర్, మండల ముస్లీం మైనార్టీ అధ్యక్షుడు షమి, మండల కోఆర్డినేటర్ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

మెడికవర్‌లో 300కిపైగా క్యాన్సర్ శస్త్రచికిత్సలు

నెల్లూరు డిసెంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం మెడికవర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ స్థాపించిన కేవలం 15నెలల్లోనే ఆరోగ్యశ్రీ ద్వారా 300 మందికి పైగా క్యాన్సర్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేసి రోగులను కాపాడమని ఆ ఆసుపత్రి అంకాలజీ సర్జన్లు డాక్టర్ ముత్తు, డాక్టర్ అవినాష్‌లు వెల్లడించారు. మంగళవారం నగరంలోని బైపాస్ రోడ్డులో ఉన్న మెడికవర్ ఆసుపత్రిలో జరిగిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ స్థాపించిన అతి తక్కువ కాలంలోనే 300కి పైగా ఆపరేషన్లు జరిగాయంటే ప్రజల్లో అవగాహన లేకపోవడమేనన్నారు. పెద్ద సంఖ్యలో క్యాన్సర్ బారినపడడం బాధాకరమన్నారు. 35 ఏళ్ళు నిండిన మహిళలు, పురుషులు ఏడాదికి ఒక దఫా క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను మొదటి, రెండో దశల్లోనే కనుగొని తక్షణ వైద్య సేవల ద్వారా వారిని కాపాడవచ్చన్నారు. మహిళల్లో ఎక్కువగా రొమ్ము, గర్భాశయ ముఖద్వారం, మెడ క్యాన్సర్‌లు వస్తున్నాయన్నారు. అలాగే గొంతు, జీర్ణాశయ క్యాన్సర్లు ఎక్కువగా ఉన్నాయన్నారు. మెడికవర్ ఆసుపత్రిలో సాధారణ క్యాన్సర్‌లతోపాటు బోన్, అన్నవాహిక, ఒవేరియన్, గర్భాశయ క్యాన్సర్‌లన్నింటినీ ఆధునిక చికిత్స అందిస్తున్నామన్నారు. రేడియోథెరపి, కీమోథెరపి, సర్జరీ ఇలా అన్ని రకాల క్యాన్సర్ చికిత్సలు పూర్తిస్థాయిలో అందిస్తున్నామన్నారు. పెట్‌స్కాన్, సిటీ, ఎంఆర్‌ఐస్కాన్, మామోగ్రఫీ లాంటి అన్ని రకాల పరీక్షలతోపాటు నైపుణ్యం గల క్యాన్సర్ డాక్టర్ల బృందం, మత్తు డాక్టర్లు బృందం ఇక్కడ 24గంటలు సేవలందించడం జరుగుతుందన్నారు. ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండటం ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్, జీర్ణాశయ క్యాన్సర్ లాంటి వాటిని రాకుండా కాపాడుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ డాక్టర్ గణేష్, పిఆర్వో చందువర్మ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ ఇంటిపై దౌర్జన్యాన్ని ఖండించాలి

కావలి, డిసెంబరు 27 ప్రభాతవార్త కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి ఇంటి వద్దకు వెళ్లి దౌర్జన్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మున్సిపల్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన నినాదాలు చేశారు. ఫ్లెక్స్‌ల వివాదం ఉద్యోగుల్ని టార్గెట్ చేస్తే ఎలా అంటూ మంగళవారం మున్సిపల్ కార్యాలయ అవరణలో మున్సిపల్ ఉద్యోగులు నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ బాబురావు, ఆర్‌ఐలు మాల్యాద్రి, మహేష్, ఉద్యోగులు రాజశేఖర్, షేక్ రఫి, సుచేంద్ర, పూర్ణిమ, ప్రమీల, లక్ష్మి, తదితరులు పాల్గొని మాట్లాడారు. రాజకీయ నాయకులు అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించడాన్ని సహించమన్నారు. మున్సిపల్ కమిషనర్ ఇంటి వద్దకు వెళ్లి దౌర్జన్యానికి పాల్పడితే ఉద్యోగులు ఎలా ఉద్యోగం చేయాలని వారు ప్రశ్నించారు.

సచివాలయాలు తనిఖీ

బిట్రగుంట, డిసెంబరు 27 ప్రభాతవార్త బోగోలు మండలంలోని జక్కేపల్లిగూడూరు, నాగులవరం సచివాలయాల్ని మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొవిడ్ వ్యాక్సినేషన్‌లో భాగంగా ఇప్పటి వరకు బూస్టర్ టీకా వేయించుకున్న వారి వివరాలు పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన వారందరికి బూస్టర్ టీకాలు వేయాలని, కొవిడ్ నిబంధనలు పాటించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ నెల 27వ తేది లోగా సామాజిక భద్రతా పెన్షన్ల వెరిఫికేషన్ జాబితాను పూర్తి చేయాలని ఆదేశించారు. శాఖల వారీగా సమీక్షించిన అనంతరం అందరు విధిగా యూనిఫామ్ ధరించి సమయపాలన పాటించి అర్జీదారులతో సామరస్యంగా మెలిగి వారి సమస్యలను పరిష్కరించాని ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ లక్ష్మీనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యారంగానికి పెద్ద పీట వేసిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్ద పీట వేశారని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ప్రశంసించారు. నాడు-నేడు, విద్యాదీవెన లాంటి అద్భుత పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. డిఎల్ఎన్ఆర్ ప్రభు త్వ హైస్కూల్‌లో 8 వతరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలు అదిరోహించాలని అన్నారు. "జగన్‌మామ " మీరందరు ఉన్నత చదువులు చదవాలని ఈట్యాబ్‌లు అందజేశారని చెప్పారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం జగన్‌మోహన్‌రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని వాళ్ల రాష్ట్రంలో కూడా ఇటువంటి పథకాలు పెడుతున్నారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ఒక చరిత్ర అని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, సీనియర్ నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, తహసిల్దారు ప్రమీల, ఎంపిడిఒ నరసింహరావు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఇఒ దిలీప్‌కుమార్, వైస్ చైర్మన్ షేక్ షాహుల్, మోర్ల మురళీ, కౌన్సిలర్లు అందె ప్రత్యూషా, షేక్ షకిలాబేగం, కంతా అనంతమ్మ, మోర్ల జయంతి, పఠాన్ నస్రీన్, కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్ , రాచూరు సత్యనారాయణ, డాక్టర్ అల్లాబక్సు, శ్రీకాంత్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, మహిళా నాయకురాలు బట్టా ప్రవల్లిక, బట్టా విల్సన్, పర్రిబాబు, ప్రధానోపాధ్యాయురాలు నాగపద్మ, మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, వాలింటర్లు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు,

సాంకేతిక విద్య కోసం విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

కావలి రూరల్, డిసెంబరు 27 ప్రభాతవార్త సాంకేతిక విద్య కోసం విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగిందని కావలి పట్టణ 18,23వ వార్డుల వైసిపి ఇన్‌చార్జులు ఎస్.కె.అబ్దుల్లా, కనపర్తి రాజశేఖర్‌లు తెలిపారు. కావలి పట్టణం వెంగళరావునగరలోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 78 మంది విద్యార్థులకు బైజూన్ క్లాస్స్, సిబిఎస్ఇ కొరకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథులు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన ట్యాబ్‌లను వినియోగించుకొని బాగా చదువుకోవాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి దేశ ప్రగతికి దోహద పడాలన్నారు. సాంకేతిక విద్యను పాఠశాల స్థాయి నుండే ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సుబ్బారావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ అమరజ్యోతి, వైస్ చైర్మన్ సయ్యద్ ఘనీబాషా, స్కూల్ సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్, శ్రామిక నగర్‌లో రూ.1.06 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో పాటు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి అనేక చోట్ల వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్లకు శ్రీకారం చుట్టారని, అందులో భాగంగా రూరల్ నియోజకవర్గంలో వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్లు 6 మంజూరు కాగా, అందులో మూడు ప్రారంభించుకున్నామన్నారు. మిగిలినవి వీలైనంత త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ కేంద్రంలో పని చేసే వైద్య సిబ్బంది ప్రజలందరికీ పూర్తి జవాబుదారీగా ఉంది. ప్రజల ఆరోగ్యపరంగా వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉండి ప్రభుత్వ ఆలోచనలను సాకారం చేయాలన్నారు. అనంతరం వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ ప్రాంగణంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నగర మేయర్ స్రవంతి, కమిషనర్ హరితలు, స్థానిక కార్పొరేటర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ కార్పొరేటర్, స్థానిక వైఎస్ఆర్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

బిట్రగుంట, డిసెంబరు 27 ప్రభాతవార్త విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని తెట్టు-కావలి రైల్వే స్టేషన్‌ల మధ్య డౌన్‌లైన్‌లో మంగళవారం రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని కావలి జిఆర్‌పి ఎస్ఐ అరుణకుమారి తెలిపారు. మృతుడు వయసు 35-40 సంవత్సరాల మధ్య వుంటుందని, తెలుపు, బులుగు రంగు గీతలు కల్గిన ఫుల్‌హ్యాండ్స్ చొక్కా, పాచి రంగు జీన్స్ ప్యాంట్ ధరించి వున్నాడని తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

2024లో వైసిపిదే ప్రభుత్వం

సీతారామపురం డిసెంబర్ 27 ప్రభాతవార్త రానున్న 2024 ఎన్నికలలో వైసిపి గెలుపుకు పార్టీ నియమిస్తున్న గృహసారుధులే కీలక బాధ్యత వహిస్తారని ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కున్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో మండలంలోనిపార్టీ కార్యకర్తలు, వాలింటరీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వంలోవాలింటరీల పాత్ర కీలకమని అవినీతి లేని పారదర్శకపాలన వైసిపి ప్రభుత్వంలోనే చూడవచ్చునని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేయడంలో వాలింటరీల కృషి ఎనలేనిదని అదే విధంగా ప్రతి ఒక్కరికి పదకాల లబ్దినిచేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోనే వైసిపి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని అన్నారు. ప్రతి 50 కుటుంబాలను క్లస్టర్ గా తీసుకొని ఆక్లస్టర్‌కు ఇద్దరు పార్టీకి చెందిన బలమైన కార్యకర్తలను పార్టీ గృహసారదులుగా తీసుకొని ప్రతి సచివాలయంకి ముగ్గురు పార్టీ కన్వీనర్లను నియమించాలని అన్నారు. ప్రతి గృహసారదులలో ఒక మహిళ, ఒక పురుషుడు, అదే విధంగా సచివాలయం కన్వీనర్‌కి రాజకీయ అవగాహన వున్న ముగ్గుర్ని ఎంపిక చేయాలని అన్నారు. రాబోయే 2024 ఎన్నికలలో రాష్ట్రంలో ఉదయగిరి నియోజకర్గంలో వైసిపిని అధికారంలోకి తీసుకొని రావాలని ఆయన కోరారు. అనంతరం మహానీయుల విగ్రహాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, ఉదయగిరి సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, సీతా రామపురం, ఉదయగిరి మండల వైసిపి కన్వీనర్లు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి, ఎఫ్‌డి సంస్థ చైర్మన్ డాక్టర్ కలివెల ఎలీషాకుమార్, మాజీ కన్వీనర్ పాణ్యం రమణయ్య, మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరపతయ్య, సర్పంచ్‌లు దుర్గయ్య, విజయమ్మ, కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, చిననాగపల్లి మహిళానేత చెరుపల్లి శ్రీదేవి, తదితర నాయకులు, కార్యకర్తలు, వాలింటరీలు పాల్గొన్నారు.

కామాక్షితాయి సేవలో చీరిచలపతిరావు దంపతులు

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షి తాయిని డిసిఎంఎస్ చైర్మన్ వీరిచలపతిరావు ఆయన సతీమణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జొన్నవాడ చైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు వారిని స్వాగతించారు. వారి గోత్రనామాలతో పూజలు చేసి వారికి తీర్ద ప్రసాదాలు అందజేశారు.

సత్తెమ్మతల్లి ఆలయానికి విరాళం

చేజర్ల, డిసెంబర్27ప్రభాతవార్త: చేజర్ల మండలం నాగులవెలటూరు కు చెందిన దాత వేలూరు కేశవచౌదరి కలువాయి మండలం తోపుగుంట గ్రామంలోని సత్తెమ్మతల్లి ఆలయానికి లక్షరూపాయలు విరాళంగా అందజేశారు. మంగళవారం గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆయన సతీమణి రేవతితో కలసి ఆలయంలో పూజలు నిర్వహించారు. గ్రామస్తులు కేశవచౌదరి దంపతులకు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి లక్షరూపాయల విరాళాన్ని ప్రకటించి గ్రామస్తులకు విరాళాన్ని అందజేశారు. ఇబ్బందుల్లో ఉన్నవారికి తనవంతు సహాయం అందించడం కేశవచౌదరి ప్రత్యేకత. ఆలయాలు నిర్మించుకునేందుకు ఎవరు వచ్చినా వారికి విరాళం అందజేస్తుంటారు. సమాజాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్న కేశవచౌదరి దంపతులను తోపుగుంట గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో నాగులవెలటూరు సర్పంచ్ షేక్ మస్తాన్, గ్రామస్తులు పాల్గొన్నారు .

కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిచే సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 35వ డివిజన్ ప్రగతి నగర్‌లో సివమెంటు రోడ్డు నిర్మాణ పనులకు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో స్థానికంగా ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వాటి పరిష్కారం కోసం శ్రమిస్తున్నారని తెలిపారు. రూరల్ ప్రజల కోసం వైసీపీ రూరల్ కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని, ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక కార్పొరేటర్ యాకసిరి వాసంతి, డివిజన్ ఇన్‌చార్జ్ శరత్‌చంద్ర పాల్గొన్నారు.

పెద్దల ఆశీర్వాద ఆత్మీయత సమావేశం

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త: ఈ నెల 29వ తేదీన ఉదయం 11 గంటలకు పొదలకూరు రోడ్డు పక్కన, ఈఎస్ఐ హాస్పిటల్ ముందు ఏర్పాటు చేసి ఉన్న పెద్దల కొలువు పరిసరాల్లో ఉండే 26, 27, 28, 29, 32, 33, 34, 35 డివిజన్లలోని పెద్దలతో ఆశీర్వాద ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. అనేక మంది విశ్రాంత ఉద్యోగులు, పెద్దలు తమ జీవితంలో అనేక అనుభవాలను వారి సమస్యలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ డివిజన్లకు సంబంధించిన పెద్దలు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.

నేడు ఎమ్మెల్యే రాక

వింజమూరు, డిసెంబర్27ప్రభాతవార్త: ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం వింజమూరుకు వస్తారని మండల పార్టీ కన్వీనర్, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్‌లు తెలిపారు. మండలంలో 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబ్‌లను పంపిణీ చేసేందుకు ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి శాంతకుమారిలు రానున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రేపటిపౌరులకోసం విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి వారి విద్యాభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. ప్రభుత్వం పంపిణీ చేయనున్న ట్యాబ్‌లతో ఇంగ్లీష్, తెలుగు పాఠ్యాంశాలు అర్థమయ్యే రీతిలో ఉపయోగించుకోవచ్చన్నారు. ఈకార్యక్రమానికి మండల వైసిపి ప్రజా ప్రతినిధులు ,నాయకులు హాజరు కావాలని వారు కోరారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఈనెల 30న కోవూరుకు వస్తున్నాడని నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు విజయవంతం చేయాలని పరిశీలకులు కంభం విజయరామిరెడ్డిపిలుపు నిచ్చారు.పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అద్య క్షతన జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు రానున్న 14 నెలలు కీలకమైనవని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని ప్రజలందరు కూడా ఆలోచించాలని ఆయన కోరారు. ఎక్కడ చూసినా ప్రజలు రాష్ట్రానికి " ఇదేం ఖర్మ " అంటు తీవ్ర ఆగ్రహంతో వున్నారని ఆయన వివరించారు.సంక్షేమపథకాల పేరుతో డబ్బులిచ్చి మద్యంలో అంతకంత వసూలు చేస్తున్నారని విమర్శించారు.ప్రజలందరు 2024లో చంద్ర బాబునాయుడుకి పట్టం కట్టాలని ఎదురు చూస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు నియోజకవర్గంలో మద్యంమాఫీయా.... గ్రావిల్‌మాఫీ యా ....ధాన్యం మాఫీయా.... గంజాయి అమ్మకాలు ఇచ్చలవిడిగా జరుగుతున్నాయని విమర్శించా రు.శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వందలకోట్లు కుంభకోణం చేశారని విమర్శించారు.కరెంటు యూ నిట్లకు లింకు పెట్టి అవ్వాతాతలు,వికలాంగుల పెన్షన్ల తీసివేశారు.వారి ఉసురు తగులు తుందని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రజలు ఎప్పుడెప్పుడు జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించాలని ఎదురు చూ స్తున్నారని ఆయన విమర్శించారు.ప్రజలు అన్ని విధాలా ప్రశాంతంగా బ్రతకాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తద్యమని అన్నారు. ఈకార్యక్రమంలో మం డల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య,బత్తల హరికృష్ణా,కావలి వెంకటేశ్వర్లు,వింజం రామానాయుడు,తాళ్ల నరసింహస్వామి,ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, దుగ్గిశెట్టి హరినాద్ ,కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్,దశరద,వల్లూరు శ్రీనివాసులు,వింజం మహేష్‌నాయుడు,మాల్యాద్రి,మీరావళి,పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కావలి మున్సిపాల్టీ అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరపాలి

కావలి, డిసెంబరు 27 ప్రభాతవార్త కావలి మున్సిపాల్టీ అవినీతి, అక్రమాలపై వెంటనే విజిలెన్స్ విచారణ జరిపించాలని జనసేన పార్టీ నేతలు యం.వి.సిద్దు,తోట శేషయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో నిరసన నినాదాల ప్రదర్శననిర్వహించారు. ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కావలి మున్సిపాల్టీలో భారీ స్థాయిలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయన్నారు. సొంత ఇల్లు కట్టుకోవాలన్నా, షాపు నిర్మించు కోవా లన్నా మధ్య తరగతి, సామాన్యులను లంచాలతో జలగల్లా పీక్కుతుంటున్నారని దుయ్యబట్టారు. ఒక ఇల్లు నిర్మాణానికి ప్లాను కావాలంటే 50 వేల నుంచి లక్ష రూపాయలు దాకా లంచం ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. సచివాలయ సిబ్బందికి చేతులు తడపందే ప్లాన్లు అప్రూవుల్ కావడం లేదన్నారు. ప్రభుత్వానికి కట్టాల్సిన 14 శాతం పన్నుకు 50 నుంచి 60 శాతం లంచాలు వసూలు చేసి ప్రభుత్వానికి పంగనామాలు పెడుతున్నారన్నారు. అక్రమ లేఅవుట్లకు అనధికార అనుమతులు ఇచ్చి లక్షల్లో వసూలు చేస్తు న్నారన్నారు. ఈ అక్రమ లేఅవుట్లలో కొనుగోలు చేసిన వారు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. చట్టాన్ని తుం గలో తొక్కి 15,20,25 అడుగులు రోడ్లు వున్న ప్లాట్స్ ఎలా అనుమతులు వస్తున్నాయని ప్రశ్నించారు. వా స్తవంగా 30 అడుగులు రోడ్డు లేని ప్లాట్లకు ఏడు శాతం స్థలం మున్సిపాల్టీకి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాతే అనుమతి ఇవ్వాలన్నారు. ముసునూరులోని ఒక లేఅవుట్‌లో బిల్డింగ్‌లు కట్టి యథేచ్ఛగా అమ్ముతు న్నారన్నారు. అక్కడ 30 అడుగుల రోడ్లు లేవన్నారు. ఏడు శాతం స్థలం మున్సిపాల్టీకి రిజిస్ట్రేషన్ చేయలేద న్నారు. ఏ విధంగా అనుమతులు ఇస్తున్నారో మున్సిపల్ అధికారులు బహిరంగంగా ప్రకటించాలన్నారు. కొత్తగా మరో భారీ కుంభకోణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇటీవల వేసిన అక్రమ లేఅవుట్లలో ప్లాట్స్‌కు అప్రూవుల్ ఇచ్చేందుకు ఆన్‌లైన్‌లో సర్వే నెంబర్లు లేవన్నారు. వీటిని ఆన్‌లైన్ చేసేందుకు లక్షలాది రూ పాయలు చేతులు మారుతున్నాయన్నారు. ఇటీవల పట్టణంలో అపార్ట్‌మెంట్లు ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్నారని చట్టపరిధిలో లేవని మున్సిపల్ అధికారులు లంచాలు తీసుకుంటూ అనధికార అనుమతులు ఇస్తున్నాం న్నారు. ప్రస్తుతం కడుతున్న అపార్ట్‌మెంట్లు అన్ని తనిఖీ చేసి చట్ట పరిధిలో నిర్మించకపోతే నిర్మాణాలు ఆపాలని డిమాండ్ చేశారు.జనసేన కావలి రూరల్ అధ్యక్షులు తిరుపతిస్వామి, మనోజ్,సాయి,శ్రీహరి, కిషోర్,తిరుపతిరావు, ఫణి,చక్రి,నవీన్, బ్రహ్మయ్య, సురేష్, విజయ్‌కృష్ణ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

బుడమగుంటలో ఒకేసారి ఐదు ఆలయాలలో చోరీలు

కావలి, డిసెంబరు 27 ప్రభాతవార్త కావలి మున్సిపాల్టీ పరిధిలోని బుడమగుంట ప్రాంతంలో వున్న ఐదు ఆల యాలలో ఒకే రాత్రి ఒకే సారి దుండగులు చోరీలకు పాల్పడి తీవ్ర సంచలనం సృష్టించారు. మంగళ వారం తెల్లవారుజామున ఆలయాల నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో చోరీల బాగోతం ఒక్కసారి గుప్పు మనింది. జానకీ రామలింగేశ్వరస్వామి(శివాలయం) ఆలయ తలుపులు పగులకొట్టి దొంగలు హుండీని తస్క రించారు. హుండీలో డబ్బులు చోరీ చేసి ఖాళీ హుం డీని పొలాల్లో వేశారు. అలాగే అంకమ్మ గుడి, పోలేం మ్మ గుడి, బ్రహ్మంగారి గుడి, మరో గుడిలో కూడా దుండగులు జొరబడి చోరీలకు పాల్పడినట్లు ప్రచారం సాగుతోంది. ఒకే రాత్రి ఐదు ఆలయాలలో చోరీలు జరిగాయన్న వార్త దావాలనంలా వ్యాపించ డంతో ఆలయాల నిర్వాహకులు, ప్రజలు భయకంపితులవుతున్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

మర్రిపాడు,డిసెంబర్27ప్రభాతవార్త:మండలంలోని మర్రిపాడు ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు మంగళవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఉన్నతపాఠశాలలోప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఆధ్వర్యంలో ఎంఇఒ మాలకొండరావ్ అధ్యక్షతన పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ నాగమణి మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే లక్ష్యంతో మన రాష్ట్ర ప్రభుత్వం బైజుస్ సంస్థతో ఒప్పందం చేసుకొని విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తుందన్నారు. వీటిని విద్యార్థులు వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, మర్రిపాడు ఎంపిటిసి సభ్యురాలు గీత, కేతిగుంటసర్పంచ్ హరితేజ, వైసిపి నాయకులు నారాయణస్వామి, సుధాకర్, ఉన్నతపాఠశాల ఉపా ధ్యాయులు శివజ్యోతి, భార్గవి, తన్య, మాధవరావ్, సుబ్రహ్మణ్యం, మోడల్‌స్కూల్ ప్రిన్స్‌పాల్ శారద, కెజిబివిప్రిన్స్‌పాల్ లక్ష్మీదేవి, మర్రిపాడున్నతపాఠశాల పేరంట్స్ కమిటీ చైర్మెన్ వెంకటేశ్వర్లు, ఎంఆర్‌జి రాజేంద్రకుమార్, సిఆర్‌పి లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభను విజయవంతం చేయండి

అల్లూరు, డిసెంబరు 27 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావలిలో జరగనున్న పర్యటనను విజయవంతం చేయాలని మంగళ వారం అల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు.ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 29వ తేది చంద్రబాబునాయుడు కావలిలో పర్యటిస్తున్న సందర్భంగా తెలుగుదేశం శ్రేణులు భారీగా తరలిరావాలని అల్లూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలకు తెలియజేశారు. బీద గిరిధర్ ఆధ్వర్యంలో మండలంలోని 9 పంచాయతీలు, నగర పంచాయతీలోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకొని చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గూడూరు మాజీ శాసనసభ్యులు సునీల్‌కుమార్ సన్నిహితులు, అల్లూరు మండల టిడిపి అధ్యక్షులు బండి శ్రీనివాసులరెడ్డి, పలగాటి శ్రీనివాసులురెడ్డి, బుర్లా కృష్ణారెడ్డి, రేబాల శంకర్‌రెడ్డి, అరగల రమణయ్య, చెంతాటి రాజశే ఖర్‌బా బు, పొనకా అక్షిత్‌రెడ్డి, పెనుమల్లి శ్రీనివాసులరెడ్డి, కావలి జగన్మోహన్‌రావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీ విద్యార్థులకు స్కాలరిప్‌లు రద్దు చేయరాదు

ఆత్మకూరు,డిసెంబర్27ప్రభాతవార్త: మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రద్దు చేయరాదంటూ మంగ ళవారం ఆత్మకూరు ఆవాజ్ మండల కమిటీ కార్యదర్శి యస్దానీబాషా తహసిల్దార్‌కు వినతిపత్రం అందజే శా రు. కేంద్ర ప్రభుత్వం 1నుండి8వ తరగతి వరకు చదివే ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్షిప్‌లు నిలుపుదల చేస్తున్నట్లు సంబంధిత కేంద్రమంత్రి పార్లమెంట్‌లో ప్రకటించడంపై తప్పుబట్టారు. పేద కుటుంబాలైన ముస్లిం విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని, కావున స్కాలర్షిప్‌లు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆవాజ్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గోరుముద్దలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే జగనన్న గోరుముద్దలో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన పథకాన్ని వెలుగు ఏపీఎం వెంకటస్వామితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకాన్ని అందించే ఏజెన్సీలు సుచిగా, శుభ్రతగా వండడమే కాకుండా పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ప్రతి పాఠశాలలో తప్పక పాటించాలన్నారు. భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు ఉన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని ఎరువుల దుకాణాలు రైతులకు మెరుగైన సేవ లు అందించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు సుజాత అన్నారు. స్థానిక కార్యాలయంలో మండ లంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన ఎరువుల దుకాణాల యాజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి దుకాణంలో నోటీసు బోర్డులు ఏర్పాటు చేయడమే కా కుండా అందులో యూరియా , ఇతర రైతులకు సంబంధించినవి తప్పనిసరిగా నోటీసు బోర్డులో స్టాకు వివ రాలు నమోదు చేయాలన్నారు. అంతేకాకుండా ధర కూడా కనబడే రీతిలో నోటీసు బోర్డులో ఉండాలన్నారు. రికార్డులు, రిజిస్టర్ల నిర్వహణ పారదర్శకంగా ఉండాలన్నారు. గోడౌన్‌లోని స్టాకుకు, నోటీసు బోర్డులో స్టాకుకు వ్యత్యాసం ఉండరాదన్నారు. ఎక్కడైనా నిర్దేశించిన ధర కన్నా ఎక్కువ అమ్మినట్లు తమ దృష్టికి వస్తే అటువంటి షాపులపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, తదితరులు ఉన్నారు.

పినాకినీ రాజు అభినందనీయులు

నెల్లూరు టౌన్, డిసెంబరు 27, ప్రభాతవార్త: శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరు బి.వి.నగర్‌లోని శ్రీరామరాజు చారిట బుల్ ట్రస్టు కార్యాలయం నందు పినా కినీ యూత్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్‌రాజు ఆల్‌ఇండియా కన్సూమర్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా సినీ దర్శకులు మహేష్‌చంద్,కృష్ణ ప ట్నం కరోనా ఆయుర్వేద వైద్యులు బొ నిగి ఆనందయ్య రాజును ఘనంగా స త్కరించారు.ఆనంద య్య మాట్లాడుతూ మురళీమోహన్‌రాజు ఎటువంటి సిఫార సులు లేకుండా తన స్వయం కృషితోను, సేవాభావంతోను రాష్ట్ర ఉపాధ క్షులుగా నియమితులు కావడం ఎంతో శుభపరిణామమన్నారు. సినీ దర్శకులు మహేష్‌చంద్ మాట్లా డుతూ మురళీమోహన్‌రాజు బహుము ఖ ప్రజ్ఞాశాలి రచయి తగా, సామాజిక కార్యకర్తగా, గత ఒకటిన్నర దశాబ్దా లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నా రని, కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని, మురళీ మోహ న్‌రాజు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరో హించాలని కోరారు. పేర్న పాటి శ్రీరామరాజు, గొలగమూడి వెంకయ్యస్వామి శిష్యులు నారాయణస్వామి, నందకృష్ణాచారి, కల్లగుంట శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇష్టమొచ్చిన వేళల్లో విధులకు హాజరు

సైదాపురం, డిసెంబరు 27, పభాతవార్త: శ్రీ పొట్టిశ్రీరా ములు నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో సచివా లయాల్లో పని చేసే సిబ్బందికి వారికి ఇష్టమొచ్చిన వేళల్లో విధులకు హాజరవుతూ పొంతన లేని కారణాలను ప్రజల కు చెబుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చుతు న్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంతో పథకాల లబ్ది ప్రజలకు చేరాలనే ఆశయంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సచివాలయ వ్యవ స్థను తీసుకురావడం జరిగింది. ఇందుకోసం నిరుద్యోగ యువతకు ఉద్యోగవ కాశాలు కల్పించి సచివాలయాల్లో ఉద్యోగులుగా నియమించడం జరిగింది. అయితే సైదాపురం మండలంలోని కొన్ని సచివాలయాల్లో సిబ్బంది విధులకు ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళతారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో మనల్ని అడిగేదెవరు అన్న చందాన సచివాలయ సిబ్బంది తీరు కనిపిస్తుంది. దీంతో పాటు పంచాయతీ కార్యదర్శులు సరిగా సచివాల యాలకు వెళ్లకుండా వారు కూడా ఇష్టానుసారంగా ఉండడంతో సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వ్యవహ రిస్తు న్నారని ప్రజల్లో విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పోతేగుంట గ్రామ సచివాలయం ఉదయం 10:45 గంటలు దాటినా తలుపులు తెరుచుకోలేదు. అందులో సిబ్బంది వారికి ఇష్టమొచ్చిన సమయంలో విధులకు హాజరవుతూ ప్రజల సమస్యలను పరిష్కరించకుండా నరకం చూపెడుతున్నారు. ఈ సచివాలయంలో రెగ్యులర్‌గా డిజిటల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో సిబ్బంది ఇష్టాను సారంగా వ్యవహ రిస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారు. ఓవక్క ప్రభుత్వం సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందు బాటులో ఉండాలని చెబుతున్నప్పటికీ వారు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా అధికారుల పర్యవేక్షణ లేనందున పోతేగుంట సచివాలయ సిబ్బంది అం తా మా ఇష్టం మమ్మల్ని అడిగేవా రంటూ లేరంటూ వారికి నచ్చినప్పుడు రావడం, వెళ్లడం జరుగుతుందని, వారి వలన మాకు ఎటువంటి ఉపయోగం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పం దించి సచివాలయ సిబ్బంది తీరుపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నేటి సచివాలయం కన్వినర్‌ల సమావేశాన్ని జయప్రదం చేయండి

రాపూరు, డిసెంబరు 27 ప్రభాతవార్త మం డల కేంద్రమైన రాపూరులో మంగ ళవారం నిర్వహించనున్న గ్రామ సచి వా లయాల కన్వి నర్‌ల తోలిసమావేశాన్ని జ యప్రదం చేయా లని రాపూరు యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి కోరారు.మద్దెల మడుగు సెంటర్‌లోని తెలు గుగంగ అతిథి గృహంలో ఉద యం 10 గంటల కు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. సచివాల యంపరిధిలోవైఎస్ఆర్‌సిపిపార్టీ కార్యక్ర మాలు అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన ఈ సచివాలయం కన్వినర్‌లసమావేశంలో వెంకటగిరి ఎమ్మెల్యే ఆనంరామనారాయణరెడ్డి పాల్గొని సచివాలయల కన్వినర్‌లకు పార్టీ విధానాలను వివరించడం జరు గుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని 18 సచివాలయాల పరిధిలోని 54 మంది కన్వినర్‌లు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. ఈయన వెంట వైసిపి నాయకులు నల్లపల్ల వెంకటరమణా రెడ్డి తదితరులువున్నారు.

డేగపూడిలో మద్యం దుకాణం వద్దు

పొదలకూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త మండలంలోని డేగపూడి గ్రామంలో ఇటీవల ప్రభుత్వం నూతనంగా మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేసింది.నిత్యం ఈ దుకాణం వల్ల తాగుబోతుల వీరంగం మరియు కొట్లాటలు అధికమైయ్యాయని ఈ గ్రామంలో మద్యం దుఖాణం రద్దు చేయలాంటు గ్రామస్తులు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి లేఖ వ్రాశారు.అనంతరం దుకాణం వద్ద యువకులు కొందరు బ్యానర్లు పట్టుకొని డేగపూడిలో మద్యం దుకాణం వద్దు అంటు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా గ్రామ స్తులు మాట్లాడుతు డేగపూడి గ్రామం పూర్తిగా వ్యవసాయం మీద మాత్రమే ఆధారపడి జీవిస్తున్న గ్రామమని కూలీ పనుల మీద బతికే కుటుంబాలే అధికమని ఈ గ్రామంలో మద్యం దుకాణాం కొత్తగా ఏర్పాటు చేయ డం వల్ల గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.డేగపూడి గ్రామం సైదాపురం ,పొదలకూరు, రాపూరు ,గూడూరు వంటి ప్రాంతాలకు కూడలి ప్రాంతం చేత వాహనాల రాకపోకలు నిత్యం అదికసంఖ్యలో ఉంటాయని ఇందుచేత ఈ మద్యం దుకాణానికి మందుబాబుల సంఖ్య పెరిపోయిందని వారు చెప్పారు.అలాగే డేగపూడికి పరిసర ప్రాంతాలైన ఇనుకుర్తి,మర్రిపల్లి,డ్యాంరోడ్డు, పెద్దరాజుపాళెం,రామాప ురం,బొంతరాజుపాళెం,కలిచేడు,మలిచేడు, తురిమెర్ల,వంటి అనేక చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఈ దుకాణానికి మందుబాబు చేరుతున్నారని ఉదయం నుండి రాత్రి వరకు గోల, కేకలతో,రచ్చరచ్చగా ఉందని అటువైపు గా వెళ్లాలంటే భయంగా ఉందని అన్నారు.ఇంతకు మించి పూర్తిగా మెయిన్‌రోడ్డుకు ఆనుకొని మద్యం షాపు పొలాల మద్యలో పెట్టడం వల్ల కొనుగోలు చేసిన మద్యాన్ని అక్కడే సేవించడం ,సీసాలు పగలగొడుతున్నారని ఆమార్గం గుండా పొలాలకు వెళ్లే వారికి గాజుపెంకులతో రక్తగాయాలు అవుతున్నాయని ఇక పాఠశాలకు వెళ్లే మార్గం కూడా అదే కావడంతో ఆడపిల్లలు ఆమార్గం గుండా వెళ్లడానికి భయ పడు తున్నారని ఆపొలం పక్కనే సాగులో వున్న వ్యవసాయానికి కూలీ పనులకు వెళ్లే ఆడవాళ్లు ఎప్పుడు ఏమౌతుందోనని ఆందోళన చెందుతున్నారని ఈ మద్యం షాపుకు కొత్త వ్యక్తులు గుంపులు,గుంపులుగా రావడం వల్ల నిత్యం భయానక వాతావరణం ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మద్యం దుకాణానికి చుట్టుపక్కల పొలం గట్ల మద్య సీసాలతో గుంపులుగుంపులుగా చేరి మద్యం సేవించడం ప్రయాణికులకు నిత్యం దర్శనమిస్తుందని ,ఎందరికో అసౌకర్యంగా ఉందని వారు పేర్కున్నారు.పచ్చని డేగపూడి గ్రామంలో ఈ మద్యం దుఖాణం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గమనించి ఈలేఖకు స్పందించి తక్షణం మద్యం దుకాణాన్ని రద్దు చేయాలంటు వారు కోరారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

అనంతసాగరం, డిసెంబర్27ప్రభాతవార్త: మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండలపరిషత్ కార్యాల యంలో మంగళవారం ఎంఇఒ బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు టాబ్‌లను పంపిణీ చేశారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, మండలా ధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ హాజరయ్యారు. ఈసందర్భంగా జడ్పీటిసి సభ్యులు మాట్లాడుతూ 8వ తరగతిలోని 402మంది విద్యార్థులకు 12,864,000రూపాయలు విలువచేసే ట్యాబులుపంపిణీ చేశామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యార్థుల అభ్యున్నతికి జగనన్న గోరుముద్ద , జగనన్న విద్యాకానుక , అమ్మఒడి పథకాలు ప్రవేశపెట్టారని ప్రతి ఒక్క విద్యార్థి ఆయనకు రుణపడి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మండల తహ సిల్దార్ అన్నదాత వెంకటరమణరావ్, మండల ఉపాధ్యక్షులు ఎ.సుధాకర్‌రెడ్డి, ఎంఆర్‌జి పోలంరెడ్డి చంద్రశే ఖర్‌రెడ్డి, వెలుగు ఎపిఎం వెంకటరమణరావు, వైకాపా నాయకులు , ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్లాసులు, ప్లేట్లు పంపిణి

కొడవలూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త : పేద విద్యార్థులకు ఏదోరకంగా సహకరించాలన్న ఉద్దేశంతో బుచ్చిరెడ్డిపాలెం సహారా ఎడ్యుకే షనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వ ర్యంలో కొడవలూరు మండలం, నార్తర్రాజు పాళెం గ్రామంలోని డిబిఆర్ఎం మండల ప్రజా పరిషత్ పాఠశాల,అదే ప్రాంగణంలోని అంగ న్వాడి కేంద్రంలోని 135 మంది విద్యార్థులకు మంగళవారం బిస్కెట్లు, గ్లాసులు, ప్లేట్లుపం పిణి కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిబిఆర్ఎం పాఠశాల భవనం మరియు స్థలం దాత అయిన బోగొల్లు రమణారెడ్డి మనమడు బోగొల్లు వెంకారెడ్డి పాల్గొనారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ పిల్లలందరూ బాగా చదువుకొని, అభివృద్ధిలోకి రావాలని, తల్లిదండ్రులకు మరియ బోగొల్లు ధర్మేంద్రరెడ్డి మెమోరియల్ పాఠశాలకు మంచిపేరు తీసుకొనిరావాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఎస్తానీ భాషా మాట్లాడుతూ ప్రతి కార్యక్రమంలోనూ దాతలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమం నిర్వహణలో సహాయం అందించిన కృష్ణమోహన్‌రెడ్డి సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దండు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు ఎ. నిర్మల, కె. యమున, ఎ. సంధ్యా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అనాధ పిల్లలకు కొత్త దుస్తులు అందజేత

నెల్లూరు టౌన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త నగరంలోని వనంతోపు సెంటర్ సమీపంలో ఉన్న జనహిత వాత్సల్య చిన్నారులు, వృద్ధులు ఆశ్రమంలో మాధవసేవయే టీం సభ్యుల సహకారంతో 80 మంది బాల బాలికలకు కొత్త దస్తులను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్రశేఖర్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రారంభించబడి గత మూడు ఏళ్ళుగా నిర్విరామంగా పలు ఆశ్రమాల్లో నిత్యావసర వస్తువులు, అన్నదాన వితరణలతో ఆదుకుంటున్న ఆ స్వచ్ఛంద సభ్యులను ఆయన కొనియాడారు. సేవా కార్యక్రమాలను ప్రారంభించిన ఉద్యోగ సంఘ నాయకులు చేజర్ల.సుధాకర్‌రావు, సేవా టీం నిర్వాహకులు పరిమళ, విశ్వనాథం, ఇందిరా, కోలా.రవి, నారాయణరాజులని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జనహిత వాత్సల్య చైర్మన్ రామదండు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివరావు, సునీత, వెంకటేశ్వరనాయుడు, నర్సారెడ్డి, రామ్మూర్తి, కృష్ణమూర్తి, వసంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పల్లకి సేవ

పార్టీలకు అతీతంగా సంక్షేమపథకాలు అమలు

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి నేటి వరకు లక్షా 80 వేల కోట్లు సంక్షేమపథకాలకు వెచ్చించిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశంసించారు. బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘంలో 3,4 వార్డులలో జరిగిన గడగడపకు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు పార్టీ లకు అతీతంగా సంక్షేమపథకాలు ప్రవేశపెడుతున్నామని చెప్పారు. సంక్షేమపథకాలు పొందిన వారిలో తెలుగుదేశం వారు కూడా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఎక్కడ చూసినా ఘన స్వాగతం చెబుతున్నారని చెప్పారు. వైసిపి సంక్షేమపథకాలకు అర్హితులై 50 మంది తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి పార్టీలో చేరడం అభినందనీయమని అన్నారు .నుడాకి సంబందించి నియోజకవర్గంలో 2195 పక్కాగృహాలు మంజూరు కావడం జరిగిందని చెప్పారు. 2012-22 గాను ఇందుకూరుపేటకు 386 కొడవలూరు 197 విడవలూరు 1529 కోవూరు 83 మంజూరు అయినట్లు తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. జగన్‌మోహన్‌డ్డి శాశ్వత ముఖ్యమంత్రి అనిఅన్నారు .ఈకార్యక్రమంలో భాగంగా మహిళలు హారతులు ఇచ్చి, పూలజల్లులతో ఆయనకు ఎమ్మెల్యేనల్లపరెడ్డి ప్రసన్నకు మార్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, సీనియర్ నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, తహసిల్దారు ప్రమీల, ఎంపిడిఒ నరసింహరావు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఇఒ దిలీప్‌కుమార్, వైస్ చైర్మన్ షేక్ షాహుల్, మోర్ల మురళీ, కౌన్సిలర్లు అందె ప్రత్యూషా, షేక్ షకిలాబేగం, కంఠా అనంతమ్మ, మోర్ల జయంతి, పఠాన్ నస్రీన్, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్ , రాచూరు సత్యనారాయణ, డాక్టర్ అల్లాబక్సు, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, నారసింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, మహిళా నాయకురాలు బట్టా ప్రవల్లిక, బట్టా విల్సన్, మండల యువజన నాయకులు చిరమణ సురేష్, పర్రిబాబు, సచివాలయ సిబ్బంది, వాలింటర్లు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు,

శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని దర్శించిన నాటా బృందం

బిట్రగుంట, డిసెంబరు 27 ప్రభాతవార్త బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటే శ్వర స్వామి దేవస్థానాన్ని మంగళవారం నార్తు అమెరికా తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు కొర్సిపాటి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 20 మంది సభ్యులు దేవస్థానాన్ని సందర్శించారు. దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దేవస్థాన కోనేరు జీర్ణోద్దరణ పనులకు ఇటీవల శ్రీధర్‌రెడ్డి అందజేసిన 25 లక్షల రూపాయలతో చేపట్టిన పనులను వారు పరిశీలించారు. ఎంతో మహిమాన్వితమైన ఈ క్షేత్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు మరింత సహాయ సహకారాలు అందించాలని కావలి మాజీ ఎయంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేయగా తమ వంతు సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు. వారి వెంట ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఏడాది నుంచి పాతబిట్రగుంటలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి

బిట్రగుంట, డిసెంబరు 27 ప్రభాతవార్త బోగోలు మండలం పాతబిట్రగుంట వంటేరు చినబాబుల్‌రెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నార్తు అమెరికా తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు కొర్సిపాటి శ్రీధర్‌రెడ్డి తన తల్లి స్వర్గీయ కొర్సిపాటి సీతమ్మ పేరిట నిర్మించిన వంటశాలని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాతబిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలానికే ఎంతో ఆదర్శమని ఇక్కడి విద్యార్థులు ప్రతి ఏడాది 10వ తరగతిలో మండల స్థాయి ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లా స్థాయి ర్యాంకులు సాధించి అందరికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ట్యాబ్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాటా ప్రతినిధులతో పాటు మండల విద్యాశాఖాధికారి జయంతిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, ప్రజాప్రతినిధులు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ద్వారా వైసీపీ ప్రభుత్వానికి ఆఖరి గడియలు దగ్గర పడ్డాయని, ప్రజలు కూడా ఈ పాలన పట్ల విసిగిపోయారని మాజీ మంత్రి పరసా రత్నం పేర్కొన్నారు. కోవూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన కోవూరు నియోజకవర్గ సంబంధించిన 10 గ్రామాల ముఖ్య నాయకులతో కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సభలకు స్వచ్ఛదంగా వేలాది మంది ప్రజలు హాజరు కావడంతో వైసీపీ నాయకులు ఆందోళన పడుతున్నారన్నారు. ఈ మూడున్నర సంవత్సరాల పాలనలో అవినీతి, అక్రమాలే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈ పరిపాలనలో రైతు పండించిన పంటకు గిట్టుబాటు లభించడమే గగణమైందన్నారు. ఈ 30వ తేది కోవూరులో పర్యటించే చంద్రబాబు నాయుడు ర్యాలీని విజయవంతం చేసేలా ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలన్నారు. దినేష్‌రెడ్డి మాటాడుతూ అవ్వాతాతలకు వివిధ కారణాలు చూపించి వేలాది పింఛన్లను తొలగించిన ఈ ప్రభుత్వానికి ప్రజలే చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పింఛన్లు కోల్పోయిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు క్యూలు కట్టి తమ గోడు వెల్లబోసుకుంటున్నారన్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు సభలకు స్వచ్ఛందంగా హాజరైన ప్రజలను కూడా వైసీపీ ప్రభుత్వంలో రైళ్లు పరిగిస్తున్నాయన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ఈ సభలకు హాజరుకావం ప్రభుత్వానికి కనువిప్పే అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు డి. సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి , లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు, రవికుమార్, బాల రవి, నాటకరాణి వెంకట్, సూరిశెట్టి శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యుడు సునీల్‌రెడ్డి, గోపాల్, సాధిక్, మహేష్, విజయ్‌కుమార్, మల్లికార్జున్‌రెడ్డి, విజయ్‌కుమార్, కొండయ్య, వెంకటేశ్వర్లు, పెద్ద సంఖ్యలో నాయకులు ఉన్నారు.

చదువుల గడ్డ ఉదయగిరి

కలిగిరి, డిశెంబర్ 27, ప్రభాతవార్త; మెట్టప్రాంతమైన ఉదయగిరి ప్రాతంలో5 మోడల్‌స్కూ ళ్లు, 4కస్తూరిభాగాంధీ బాలికలపాఠశాలలు, ఒక నవోదయపాఠశాల ఉదయగిరి నియోజకవర్గానికి వచ్చాయంటే అది ఒక్క మేకపాటి కుటుంభం వల్లే సాధ్యమైందని ఉదయగిరి శాసన సబ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం తరపున ట్యాబ్‌లు అందజేసేకార్యక్రమం మంగళవారం కలిగిరి ఎపి మోడల్‌స్కూల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముక్య అతిదిగా విచ్చేసిన మేకపాటి ముఖ్యమంత్రి ప్రభుత్వంతరపున ట్యాబ్‌లను కలిగిరిమండలంలో 8వతరగతి చదివే సుమారు 380మందికి అందజేసే కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేకపాటి మాట్లాడుతూ ఉదయగిరి ప్రాతం మెట్ట ప్రాంతమన్నారు. ఇక్కడ చదువుల అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకనే తాను శాసన సబ్యునిగా విధ్యకు అధిక ప్రాదాన్యత నిచ్చినానన్నారు. జిల్లాలో ఎక్కడా లేనివిధంగా 5ఎపి మోడల్‌స్కూళ్లు, 4కస్తూరిబాగాంధీ పాఠశాలలు ఒక నవోదయ విశ్వవిద్యాలయంతీసుకురావడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లాలోనే నవోదయస్కూలు జిల్లాకు ఒక్కటిరాగా మాఅన్నగారు రాజమోహన్‌రెడ్డి కృషిచేసి ఆవిధ్యాలయాన్ని క్రిష్ణాపురంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయగిరి ప్రాతంలోఏర్పాటుచేసిన ఎపి మోడల్‌స్కూళ్లు సర్వాంగసుందరంగా ఉన్నాయన్నారు. వాటిల్లో చదివే విద్యార్థులుసైతం వినసొంపుగా ఇంగ్లీషు మాట్లాడుతుంటే ఆబిగ్గలగన్న తల్లిదండ్రులు, ఉపాద్యాయులు ఆనందం వ్యక్త పరుస్తున్నారన్నారు. ఇదికాదా అబివృద్ధింఅంటేఅన్నారు. ఇదికాదా వారికి మనమిచ్చే సంపద అన్నారు. మోడల్‌స్కూళ్లలోనాణ్యమైన విద్యనందిస్తు న్నారు. ఇక్కడ చదివిన బాలబాలికలు ఉన్నశిఖరాలు చేసి ఐఏయస్, ఐపియస్, డాక్టర్లు, ఇంజనీర్లుకావాలని ఆకాంక్షించారు. ఇంతటి ఆలోచనాశక్తితో విధ్యార్థులను ముందుకు తీసుకుపోతున్న మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సియంగా పదికాలాలపాటు ఉండాలన్నారు. నాడుతండ్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజలు అందరూ బాగుండాలని ఆరోగ్యశ్రీ, అందరికీ గృహాలమంజూరు, 108లాంటి ఏర్పాట్లుచేసి ప్రజలగుండెల్లో చిరస్తాయిగా నిలిచిపోతే నుడు తండ్రిని మించిన తనయుడిగా మరోఅడుగుముందుకు వేసి ప్రజలకు కావలసిన అవసరాలు తీరుస్తూ జగన్ ఆపద్భాందవుడైనాడన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మరలా కావాలంటే రాబోయే2024 ఎన్నికల్లో మరలా వైయస్ పార్టీని గెలిపించి ఉదయగిరిలో నన్ను, ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో కస్తూరిభాగాంధీ బాలికలపాఠశాలలో 8వ తరగతి చదువుతూ అంతర్జాతీయ స్థాయిలో జంప్‌రోప్ పోటీలలో వెండి పథకం సాదించిన సుష్మితను, బాలికకు శిక్షణిచ్చి ప్రోత్సహించి ఉన్నత శిఖరాలకు చేర్చిన పిఇటి ఉపాద్యాయురాలు స్పందనను యంఎల్‌ఏ శాలువాతో ఘనంగా సత్కరించి అబినందనలు తెలియజేశారు. జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి, మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి ,సర్పంచిలు రాగిదివ్య, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త : జిల్లాలో త్వరలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గృహ నిర్మాణాల గృహ ప్రవేశాలు 10 వేలకు పైగా చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు అన్నారు. కోవూరులోని డీఈ కార్యాలయంలో మంగళవారం ఆయన పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 58 వేల గృహాలు తొలి దశలో మంజూరు కాగా మరలా నుడా కింద మరో 30 వేల గృహాలు కూడా మంజూరయ్యాయన్నారు. తొలి దశలో మంజూరైన గృహాలు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. గృహ నిర్మాణ శాఖ దా్వరా సిమెంటు , ఇసుక, కమ్మి కాకుండా ఇంటి ఉపయోగపడే కిటికీలు , తలుపులు, ద్వారబందాలు , బాత్రూమ్ మెటీరియల్స్, ఎలక్రిక్ మెటీరియల్స్ కూడా అందజేస్తున్నామన్నారు. ఇప్పటికే కోవూరు గృహ నిర్మాణ శాఖ సబ్‌డివిజన్ పరిధిలోని కొమరిక గ్రామంలో 24 గృహాలను కేవలం గృహ నిర్మాణ శాఖ అందించే వివిధ రకాల మెటీరియల్ ద్వారా మోడల్‌గా నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోవూరు సబ్ డివిజన్ పరిధిలోని బీసీ కాలనీ, ఇనమడుగు జగనన్న కాలనీ, పడుగుపాడు జగనన్న కాలనీల్లో 10170 గృహాలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డీఈ జగదీశ్వరి, ఏఈ భాస్కర్‌రెడ్డిలు ఉన్నారు.

పెన్షన్ నగదు పెంచేందుకు ఉన్న పెన్షన్ దారులను ఊడగొడట్టం సిగ్గుచేటు

నెల్లూరు, డిసెంబరు27 ప్రభాతవార్త-విద్య జనవరి 1నుండి వృద్దులకు ఇచ్చే పెన్షన్ ను 250పెంచి ఇవ్వనున్నామని ముఖ్యమంత్రి ప్రకటించిన నాటినుండి పాత పెన్షన్ దారులలో అర్హరహితపైన కారణచాలను చూపించి రద్దుచేయటం సిగ్గుచేటని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక సుబేదారుపేట జనసేన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతనంగా పెన్షన్స్ నగదును పెంచేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుటిల పన్నాగం పన్నారన్నారు. పాత పెన్షన్ దారుల్లో వేలమందిని అనర్హులుగా ప్రకటించి వారిని పెన్షన్స్‌ను రద్దుచేసారని, ఆ నగదునే పెంచి ఇచ్చిన నగదుకుప్రభుత్వం వాడుకోనుంని ఆరోపించారు. కేవలం నెల్లూరునగర, రూరల్ ప్రాంతాల్లోనే 8500 పెన్షన్‌వరకు అధికారులు వివిధ కారణాలు చెప్పి రద్దుచేసారన్నారు. సుమారు 25వేలమంది ఓటర్లు ప్రభుత్వంపై కనె ర్ర చేస్తున్నారని దుయ్యట్టారు. పెన్షన్స్ రద్దుచేసి నిన్న హుహుటిని నెల్లూరు నగర, రూరల్ ఎమ్మెల్యేలు అధికారులతో సమీక్షలు నిర్వహించినా పలితం లేకుండా పోయిందన్నారు. 1000 చదరవకు గజాల ఇండ్లు, 300 యూనిట్లు దాటి కరెంటు బిల్లు రావటం, రెండు మీటర్లు ఉన్న వారికి, 100సిసి బైక్,కార్ కలిగిన వారికి ఇలా అర్ధంలేని ప్రమాణాలను పరిగనలోకి తీసుకుని పండు ముసలివారిని ప్రభుత్వం నానా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అసమర్ధ పాలకు పెన్షన్స్ రద్దే ప్రత్యక్ష్య నిదర్శనమన్నారు. పెన్షన్ పై జీవితాన్ని నడిపిస్తున్న పండుటాకులను ఇబ్బందులకు గురిచేయటం దారుణమన్నారు. రాష్ట్రాని అప్పుల పాలు చేసిన జగన్ అభివృద్ధిని పూర్తిగా మరిచిపోయారని, అర్ధంలేని సంక్షేమాలు కొనసాగించేందకు లబ్దిదారుల్లో ఏరివేతను చేపట్టారన్నారు. గతంలో అత్యధిక స్థానాల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన అనేక పార్టీలు నేడు ప్రజాగ్రహానికి గురై నామరూపాలు లేకుండా పోయాయని, వైకాపా ప్రభుత్వతీరు కూడా అలాగే ఉందన్నారు. రాష్ట్రం విడిపోయిన అనంతరం అత్యధిక మెజారిటీలో ప్రజలలు నిమ్మి గెలిపించి పాలించమని అవకాశం ఇస్తే ముఖ్యమంత్రి దీనిని పూర్తిగా నిర్వీర్యం చేసారన్నారు. పేక మేడలాంటి వైకాపా ఎప్పుడు కూలిపోతుందో ఎవ్వరూ చెప్పే పరిస్థితి లేదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు సంఘటింగా అధికార వైకాపాపు బుద్ధి చెప్పాలని, తమ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు ప్రశాంత్ గౌడ్, కంధర్, హేమచంద్ర, షాజహాన్, ఇంతియాజ్, ఉమాదేవి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ప్రేమ్‌సాగర్‌రెడ్డికి జిల్లా జనసేనాని ఆత్మీయ సత్కారం

నెల్లూరు, డిసెంబరు27 ప్రభాతవార్త-విద్య సేవా సాగరుడు బిరుదుగాంచిన ప్రముఖవ్యాపారవేత్త, ప్రైమ్‌హెల్త్‌కేర్ సర్వీసెస్ సిఈఓ , ప్రవాసాంధ్రుడు డాక్టర్ ప్రేమ్ సాగర్‌రెడ్డి దంపతులకు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి ఆయన నివాసంలో ఆత్మీయ సత్కారాన్ని గావించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ మాట్లాడుతు ఎంత ఎదిగినా ఓదిగి ఉండాలన్న సామెతకి ప్రత్యక్ష్య నిదర్శనం ప్రేమ్ సాగర్‌రెడ్డి అని కొనియాడారు. ప్రవాస భారతీయునిగా, వ్యాపారవేత్తగా ఉంటూ దేశానికి చెందిన వారికి ఇతర దేశాల్లో కలిగే ఇబ్బందులను తన ఇబ్బందులుగా బావించి సేవచేసే వారన్నారు. అంతటి సేవా దర్శి తమకు బందువులు కావటం గర్వకారణమన్నారు. అనంతరం శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి ప్రేమ్ సాగర్ దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర కార్యదర్శి దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, నాయకులు షేక్.ఆలియా, రహీం, సారధి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి క్యాలెండర్ ఆందజేత

రాపూరు, డిసెంబరు 27 ప్రభాతవార్త ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి నూతన ఆంగ్ల సంవత్సరాదిక్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబుకు ఆలయ చైర్మన్ చెన్నుతిరిపాల్ రెడ్డి, ఇఓ వెంకటసుబ్బయ్యలుఆందజేశారు. కలెక్టర్ కార్యలయానికి చేరుకోన్న వీరు ముందుగా జిల్లా కలెక్టర్‌కు స్వామి వారి తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు. అనంతరం స్వామ వారి క్యాలెండర్ ఆందజేశారు. ఈ సందర్భంగా కోనలో వివిద అభివృద్ధి పనుల వివరాలనుకలెక్టర్‌కు వారు వివరించారు. అలాగే జనవరి నెల 2వ తేది పెంచలకోనలో స్వామి ముక్కోటీ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు హాజరుకావాలని వారు కలెక్టర్‌ను కోరారు.

బుచ్చి నుండి జొన్నవాడ మీదుగా నెల్లూరుకి ఆర్‌టిసి ప్రారంభం

బుచ్చి డిసెంబర్ 27 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం జొన్నవాడ మీదుగా నెల్లూరుకి మంగళవారం ఆర్‌టిసి బస్సును వవ్వేరు బ్యాంకుచైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, మండలాద్యక్షులు మన్నెపల్లి శ్రీనివాసులు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్‌నారాయణ మాట్లాడుతు జొన్నవాడ మీదుగా ఆర్టీసి బస్సు చాలా అవసరమని అనేక పర్యాయాలు సమావేశాలలో చర్చించి మండల పరిషత్‌తో తీర్మానం చేయించడం జరిగిందని తెలిపారు. ఈ బస్సు వేసినందువల్ల మినగల్లు, పెనుబల్లి, సాల్మానుపురం, జొన్నవాడ నుండి నెల్లూరుకి నిత్యంవెళ్లే రైతులకు, రైతు కూలీలకు, విద్యార్థులకు, చిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. బస్సు వచ్చేందుకు కృషి చేసిన బిజెపి రాష్ట్రఅధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డికి, ఎంపిపి మనె న్నపల్లి శ్రీనివాసులు, జడ్‌పిటిసి సూరా ప్రదీపకు, ఎంపిడిఒ నరసింహారావు, వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మండల ఉపాధ్యాక్షురాలు నాగిరెడ్డి కీర్తనరెడ్డి, నాగిరెడ్డి ద్వారకనాద్‌రెడ్డి, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవా ప్రసాద్ , పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య ,కీలకుప్ప శ్రీనివాస్‌యాదవ్, చేవూరు శ్రీనివాసులు, శివకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో టీచర్ మృతి

కావలి, డిసెంబరు 27 ప్రభాతవార్త కావలి పట్టణంలోని బుడమగుంట వద్ద మోటార్‌బైక్‌పై వస్తున్న టీచర్ మాల కొండయ్య(47)ను టిప్పర్ లారీ ఢీకొనడంతో సోమవారం రాత్రి అక్కడికక్కడే మృతి చెందాడు. జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాళెం గ్రామంలో టీచర్‌గా పనిచేస్తున్న పాలిశెట్టి మాలకొండయ్య మోటార్ బైక్‌పై కావలికి వస్తుండగా ఈ సంఘటన జరిగింది. టు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అల్లూరులో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

అల్లూరు, డిసెంబరు 27 ప్రభాతవార్త అల్లూరు రామకృష్ణ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రతాప్‌కుమార్‌రెడ్డి ట్యాబ్‌లు పంపిణీ చేసి మాట్లాడారు. జగనన్న ఇచ్చిన మాట ప్రకారం 95 శాతం అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు అందుబాటులో వుండేందుకు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రంలో ట్యాబ్‌లు పంపిణీ చేయగా ఈ రోజు మన కళాశాలలో ట్యాబ్‌లు పంపిణీ చేయడం సంతోషంగా వుందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించాలని ఆయన తెలిపారు. విద్యార్థుల కొరకు జగనన్న ప్రభుత్వం అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, విద్యాదీవెన, వసతి దీవెన, గోరుముద్ద, విదేశీ విద్య వంటి ఉన్నత పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ పరిశీలకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి, సామంతుల సురేష్‌రెడ్డి, కావలి ఎయంసి వైస్ చైర్మన్ ఊటు శ్రీకాంత్‌రెడ్డి, తహశీల్దార్ చెంచయ్య, ఎంపిడివో శ్రీదేవి, కమిషనర్ పణికుమార్, కమిషనర్ నాగేశ్వరరావు, మండల స్పెషలాఫీసర్ మృదుల, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, కోడూరు సాధక్‌రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

వింజమూరు, డిసెంబర్27 ప్రభాతవార్త: వింజమూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాదిహామీ పథకం ద్వారా 2020-21, 2021-22సంవత్సరానికి సంబంధించిన పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈతనిఖీల్లో 4,10,022రూపాయలను రికవరీగా తేల్చారు. వింజమూరు మండలంలోని బుక్కాపురం, ఎ.కిస్తీపురం, గుండెమడకల, నల్లగొండ్ల, శంఖవరం, నందిగుంట, ఊటుకూరు, రావిపాడు, కాటేపల్లి, చాకలికొండ, జనార్ధనపురం ,వింజమూరు పంచాయతీల్లో 2020-21సంవత్సరంలో 972 పనులకు గాను 14,03,31,348రూపాయల ఖర్చు చేశారు. 2021-22 సంవత్సరానికి 564పనులకు 15,97,32,911రూపాయలు ఖర్చు చేశారు. ఈ నివేదికల ఆధారంగా 4.10,020రూపాయలు డిఆర్‌పిలు తేల్చారని వాటిని రికవరీకి ఆదేశించామని ఉపాదిహామీ అడిషనల్ పిడి నిర్మలాదేవి , ప్రొసీడింగ్ అధికారి సంజీవ రావ్‌లు తెలిపారు. ఈకార్యక్రమంలో క్వాలిటీ కంట్రోలర్ వేణుగోపాల్‌రావ్, అంబుట్స్‌మెన్ వెంకటరెడ్డి, ఎస్ఆర్‌పి తిరుపతిరావ్, ఎస్‌టిఎం లోకేష్‌రెడ్డి, స్థానిక ఎంపిడిఒ ప్రసన్నకుమారి, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్‌నల్లగొండ్ల సృజన, ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, గువ్వల మల్లిఖార్జున , యాకసిరి భవాని, బుక్కాపురం సర్పంచ్ చెరుకూరు రసూల్, నందిగుంట సర్పంచ్ ఖాజారెడ్డి, నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, జయంతిరెడ్డి, వెలుగుఎపిఎం శ్రీనివాసరావ్, ఎపిఒ నాగరాజ్, వెలుగు, ఉపాదిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

మైనర్ల డ్రైవింగ్‌పై పోలీసుల కొరడా

వింజమూరు, డిసెంబర్27 ప్రభాతవార్త: వింజమూరు పట్టణంలో మంగళవారం కావలి, ఉదయగిరి రహదారిపై వాహనతనిఖీలు చేపట్టారు. మైనర్‌డ్రైవింగ్‌పై ఎస్ఐ జంపానికుమార్ కొరడా ఝుళిపించారు. సుమారు 20వా హనాలకు అపరాధరుసుం